RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in




సంపుటి -13 సంచిక - 470 | 15 సెప్టెంబర్ మంగళవారం 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--

# తెలంగాణ ధనిక రాష్ట్రం..

## అది రోశయ్య చలవే : సీఎం రేవంత్ రెడ్డి



- తెలంగాణ మిగులు బడ్జెట్‌కు రోశయ్య ముందుచూపే కారణమన్న రేవంత్ రెడ్డి

- రోశయ్యకు కాంగ్రెస్ పార్టీ సముచిత గౌరవం ఇచ్చిందని వెల్లడి - తన ఎదుగుదలకు రోశయ్య సలహా ఇచ్చారని గుర్తుచేసుకున్న సీఎం

- హైదరాబాద్‌లో రోశయ్య విగ్రహ ఏర్పాటును సమర్థించిన రేవంత్ - ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి ప్రభుత్వ సాయం

తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు రూ.16,000 కోట్ల మిగులు బడ్జెట్‌తో ఆవిర్భవించిందంటే, ఆ ఘనత పూర్తిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్యకే దక్కుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. రోశయ్య ముందుచూపు వల్లే 2014 జూన్ 2న తెలంగాణ ధనిక రాష్ట్రంగా ఏర్పడిందని స్పష్టం చేశారు.ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన రోశయ్యకు కాంగ్రెస్ పార్టీ సముచిత గౌరవం ఇచ్చిందని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చెన్నారెడ్డి, విజయభాస్కర రెడ్డి, వై.ఎస్. రాజశేఖర రెడ్డి వంటి ముఖ్యమంత్రులు రాష్ట్ర ఖజానా బాధ్యతలను ఆర్యవైశ్యులకే అప్పగించారని తెలిపారు. రోశయ్య అత్యధిక కాలం ఆర్థిక మంత్రిగా పనిచేసి, 16 సార్లు రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనతను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా రోశయ్యతో తనకున్న అనుబంధాన్ని రేవంత్ రెడ్డి గుర్తుచేసుకున్నారు. తాను శాసనమండలిలో దూకుడుగా మాట్లాడినప్పుడు, రోశయ్య తనను పక్కకు పిలిచి కోపాన్ని తగ్గించుకుని అనుభవంతో ముందుకు వెళ్తే ఉన్నత శిఖరాలకు చేరుకుంటావని సలహా ఇచ్చారని వెల్లడించారు. రోశయ్య ఎప్పుడూ కఠినంగా విమర్శించలేదని, తన చతురత, వాగ్ధాటితోనే పదునైన వ్యాఖ్యలు చేసేవారని అన్నారు.హైదరాబాద్‌లో రోశయ్య విగ్రహం ఏర్పాటును కొందరు విమర్శించారని, కానీ నాలుగు దశాబ్దాల క్రితమే హైదరాబాద్‌కు వచ్చి, కష్టసుఖాల్లో ఇక్కడే ఉంటానని చెప్పిన ఆయన మాటకు గౌరవమిచ్చి విగ్రహాన్ని ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి వివరించారు.ఆర్యవైశ్యులు సౌమ్యులని, ఆత్మగౌరవం, ముందుచూపు, విజ్ఞత వారి డీఎన్ఏలోనే ఉన్నాయని సీఎం ప్రశంసించారు. ఎంతోమంది పేదరికంలో ఉన్నా, ఆత్మగౌరవానికి విలువిచ్చి తమను పేదవారిగా చెప్పుకోవడానికి ఇష్టపడరని అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ, ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు వంటి మహనీయులు ఆర్యవైశ్య వర్గానికి చెందినవారేనని గుర్తుచేశారు. ఆర్యవైశ్యులకు దక్కాల్సినంత గుర్తింపు రాలేదని పేర్కొన్న సీఎం, ఈ ఆత్మగౌరవ భవనం పేద ఆర్యవైశ్యుల అవసరాలు తీర్చాలని ఆకాంక్షించారు. భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

## ఆదిలాబాద్ విమానాశ్రయ పనులు

# వేగవంతమయ్యాయి

### : కిషన్ రెడ్డి



ఉత్తర తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నమైన ఆదిలాబాద్ విమానాశ్రయ ప్రాజెక్టు పనులు వేగవంతం అయ్యాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. వాణిజ్యపరంగా, వ్యూహాత్మకంగా కీలకమైన ఈ ప్రాజెక్టు పురోగతిపై ఈరోజు ఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో ఆయన చర్చించారు.ఈ భేటీలో ఆదిలాబాద్‌లో జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ (జీఖూా) అభివృద్ధికి రక్షణ మంత్రిత్వ శాఖ సంపూర్ణ సమ్మతి తెలిపినట్లు కిషన్ రెడ్డి వెల్లడించారు. ప్రాజెక్ట్ పురోగతిని వేగవంతం చేసేందుకు రక్షణ శాఖ, పౌర విమానయాన శాఖ, తెలంగాణ ప్రభుత్వాల నుంచి వచ్చే వారంలోగా ఒక్కో నోడల్ అధికారిని నియమించాలని నిర్ణయించినట్టు తెలిపారు. డీపీఆర్, మాస్టర్ ప్లాన్ రూపకల్పన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని నిర్ణయించామని చెప్పారు.
గత ఏప్రిల్ 17న అధికారుల బృందం క్షేత్రస్థాయి స్థలాన్ని పరిశీలించి 2.75 కిలోమీటర్ల రన్‌వే నిర్మాణానికి ఆమోదం తెలిపిందని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (IAF) వద్ద ఉన్న 369.45 ఎకరాలకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం మరో 1,500 ఎకరాల భూమిని సేకరించనుందని తెలిపారు. ఇక్కడ ఎయిర్‌ఫోర్స్ శిక్షణా కేంద్రాలు, హ్యాంగర్లతో పాటు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పౌర విమానాల సివిల్ టెర్మినల్, మెయింటెనెన్స్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

## ధరణి పేరుతో బీఆర్ఎస్

# భూదందా

### : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని లక్షలాది ఎకరాల భూములను ఆక్రమించిందని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. శనివారం శాసనసభలో 22-ఏ నిషేధిత భూములపై జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజల ఆస్తులకు పూర్తిస్థాయిలో రక్షణ కల్పించడమే తమ ప్రభుత్వ రెవెన్యూ సంస్కరణల ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ రెవెన్యూ శాఖను తన వద్దే ఉంచుకుని భూ అక్రమాలకు పాల్పడ్డారని పొంగులేటి విమర్శించారు. రాష్ట్రంలోని 2.49 కోట్ల ఎకరాల భూమిని తమ సొంత ఆస్తిగా భావించి గత ప్రభుత్వం పాలన సాగించిందని దుయ్యబట్టారు. ధరణి పోర్టల్ నిర్వహణను దివాలా తీసిన ఒక విదేశీ కంపెనీకి అప్పగించారని, పోర్టల్‌పై ఉన్న నియంత్రణను దుర్వినియోగం చేస్తూ అర్ధరాత్రి వేళల్లో రిజిస్ట్రేషన్లు చేశారని ఆరోపించారు.పోర్టల్‌లోని సాంకేతిక లోపాల వల్ల లక్షలాది మంది రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చిందని, ఈ క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురై వందలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం, వారి బంధువులు మాత్రమే లబ్ధి పొందారని, సామాన్య ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. శాసనసభ సాక్షిగా తమ అక్రమాలు బయటపడుతుండటంతోనే గత పాలకులు చర్చ నుంచి పారిపోతున్నారని పొంగులేటి ఎద్దేవా చేశారు. భూ పరిపాలన, ధరణి పోర్టల్ అంశాలపై సభలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది.

## మరో 18 నియోజకవర్గాలకు

# ఇన్‌చార్జులను ప్రకటించిన కవిత




రాష్ట్ర రాజకీయాల్లో సొంత పార్టీ తెలంగాణ రక్షణ సేనను బలోపేతం చేసుకునే దిశగా ఆ పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత శరవేగంగా అడుగులు వేస్తున్నారు. సంస్థాగత నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించిన ఆమె, తాజాగా వినాయక చతుర్థి శుభసందర్భాన్ని పురస్కరించుకుని పార్టీ పరంగా పలు కీలక నియామకాలను చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా మరో 18 కీలక అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇన్‌చార్జులను ఖరారు చేయడంతో పాటు, పలు జిల్లాలకు నూతన అధ్యక్షులను, అనుబంధ విభాగాల వారీగా బాధ్యులను నియమిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు.ఈ తాజా జాబితాతో కలిపి ఇప్పటివరకు రాష్ట్రంలోని మొత్తం 60 అసెంబ్లీ స్థానాలకు ఇన్‌చార్జుల నియామకం పూర్తయినట్లయింది. గ్రేటర్ హైదరాబాద్ పరిసర ప్రాంతాలైన పటాన్‌చెరు, కుత్బుల్లాపూర్, జూబ్లీహిల్స్, ఖైరతాబాద్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, నాంపల్లి, అంబర్‌పేట్, ఇబ్రహీంపట్నంతో పాటు ఉత్తర, దక్షిణ తెలంగాణలోని ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, ఖానాపూర్, నిర్మల్, హుజూరాబాద్, దేవరకొండ, ఇల్లందు, అశ్వారావుపేట నియోజకవర్గాలకు కొత్త ఇన్‌చార్జులను నియమించారు. దీనికి తోడు మెదక్ లోక్‌సభ స్థానానికి కూడా పార్టీ అధ్యక్షుడిని ప్రకటించడం ద్వారా తెలంగాణ రక్షణ సేన రాబోయే ఎన్నికల వ్యూహానికి సమరశంఖం పూరించినట్లయింది.

## కుటుంబంతో కలిసి గణపతి పూజలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం ఆయన తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి గణపతి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీస్సులు అందుకున్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సోషల్ మీడియా వేదికగా తన సందేశాన్ని పంచుకున్నారు. ప్రజలందరి జీవితాల్లో ఎదురయ్యే ఆటంకాలు తొలగిపోయి, ప్రతి ఒక్కరూ విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి పూజలో పాల్గొన్న ఫొటోలను ఆయన ఈ సందర్భంగా షేర్ చేశారు.“వినాయక చవితి సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి గణపతి పూజా కార్యక్రమంలో పాల్గొన్నాను. ప్రజలందరి జీవితాల్లో విఘ్నాలు తొలగి, విజయాలు సిద్ధించాలని ప్రార్థిస్తూ, రాష్ట్ర ప్రజలందరికి వినాయక చవితి శుభాకాంక్షలు“ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పోస్టులో పేర్కొన్నారు.

## రేవంత్ ప్రభుత్వానికి గణనాథుడు

# సద్బుద్ధిని ప్రసాదించాలి

### : రాంచందర్ రావు



తెలంగాణ రాష్ట్రంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, వైభవంగా నిర్వహించుకోవడానికి గణేశ్ మండప నిర్వాహకులకు విధిగా పూర్తిస్థాయి సహకారం అందించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ప్రభుత్వ యంత్రాంగాన్ని కోరారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ ప్రజలకు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసేలా, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేలా రేవంత్ రెడ్డి సర్కార్‌కి ఆ విఘ్నేశ్వరుడు ‘సద్బుద్ధి’ని ప్రసాదించాలని తాను వేడుకున్నట్లు వ్యాఖ్యానించారు.రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి రైతాంగం పాడిపంటలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ప్రతీ కుటుంబం ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించేలా గణనాథుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. ఏటా గణేశ్ ఉత్సవాల పట్ల ప్రజల్లో భక్తిప్రపత్తులు ఇనుమడిస్తున్నాయని, ఊరూరా ప్రజలు పెద్ద ఎత్తున ఈ వేడుకల్లో భాగస్వాములు కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. భక్తులకు, మండపాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు భద్రతా, రవాణా ఏర్పాట్లను పటిష్ఠం చేయాలని సూచించారు.

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
15 సెప్టెంబర్ మంగళవారం 2026

# జయరాజ్‌కు ఉత్తమ సేవా పురస్కారం

## - 38 సార్లు ఓ నెగటివ్ రక్తదానం.. - పోలీసు విధులతో పాటు ప్రాణదానంలోనూ ఆదర్శం

**హనుమకొండ, సెప్టెంబర్ 14 హైదరాబాద్ ఎస్టేట్:**

పోలీసు విధుల్లో కర్తవ్యనిబద్ధతతో సేవలందిస్తూనే రక్తదానాన్ని సామాజిక బాధ్యతగా స్వీకరించి ఆపదలో ఉన్నవారికి ప్రాణాధారంగా నిలుస్తున్న కేయూ పోలీస్‌స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ జి. జయరాజ్‌కు ప్రతిష్ఠాత్మక 'ఉత్తమ సేవా పురస్కారం–2026' దక్కనుంది. అత్యవసర పరిస్థితుల్లో ఎంతో కీలకమైన ఓ నెగటివ్ రక్తాన్ని ఇప్పటివరకు 38 సార్లు దానం చేసిన జయరాజ్.. రక్తం కోసం ఎదురుచూస్తున్న పలువురికి అండగా నిలిచారు. రక్తదాన శిబిరాల్లోనూ చురుకుగా పాల్గొంటూ, అవసరమైన వారికి రక్తం



అందేలా తనవంతు సహకారం అందిస్తున్నారు. జయరాజ్ సేవలను గుర్తించిన 'భారత్ రక్తదాన్ సేవా మిషన్ అసోసియేషన్' ఆయనను 'ఉత్తమ సేవా పురస్కారం–2026'కు ఎంపిక చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో రక్తదానం, సామాజిక సేవల్లో విశేష కృషి చేస్తున్న రక్తదాతలు, సేవా కార్యకర్తలను గుర్తించి సంస్థ ఈ పురస్కారాలను అందిస్తోంది. ఈ నెల 20న ఉదయం 10 గంటలకు నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో జయరాజ్‌ను సన్మానించి పురస్కారం అందజేయనున్నారు. ఖాకీ విధుల్లో కర్తవ్యనిబద్ధత.. రక్తదానంలో ప్రాణదానం.. 38 సార్లు ఓ నెగటివ్ రక్తం అందించి మానవతా సేవకు అంకితమైన జయరాజ్ కృషికి ఈ పురస్కారం గుర్తింపుగా నిలవనుంది.

# కులం దాటిన బంధం.. నమ్మకంతో నిలిచిన కుటుంబం

## - తొమ్మిదో తరగతిలో మొదలైన పరిచయం..
## - ప్రేమగా మారి జీవిత భాగస్వామ్యంగా - చిన్న ఇంటి నుంచి విదేశీ జీవితం వరకు..
## - స్నేహం, గౌరవం, బాధ్యతతో సాగిన రాజ్‌కుమార్‌సరిత ప్రయాణం

**వరంగల్, సెప్టెంబర్ 14 హైదరాబాద్ ఎస్టేట్ ప్రత్యేక కథనం:**

తొమ్మిదో తరగతిలో మొదలైన ఓ పరిచయం.. స్నేహంగా మారింది. ఆ స్నేహం ప్రేమగా ఎదిగి కులాంతర వివాహానికి దారితీసింది. కులాలు వేరైనా మనసులు ఒక్కటయ్యాయి. ఆ బంధాన్ని జీవితాంతం నిలబెట్టుకోవాలన్న నమ్మకంతో కలిసి అడుగులు వేశారు. అక్కడితో కథ ముగియలేదు.. అసలు జీవన ప్రయాణం అప్పుడే మొదలైంది. బందెల రాజ్‌కుమార్‌సరిత దంపతులు పెద్దగా ఆస్తిపాస్తులు, ఆర్థిక సౌకర్యాలు లేని పరిస్థితుల్లో తమ జీవితాన్ని ప్రారంభించారు. చిన్న ఇల్లు, సాధారణ జీవితం ఉన్నా.. భవిష్యత్తుపై ఆశలు మాత్రం పెద్దవే. 'చదువు ఉంటే చీకటికి కూడా దారి కనిపిస్తుంది' అనే తండ్రి మాటను స్ఫూర్తిగా తీసుకుని రాజ్‌కుమార్ విద్యను కొనసాగించారు. సరిత ఎంసీఏ, ఎంబీఏ పూర్తి చేసి ఉద్యోగ జీవితంలోకి అడుగుపెట్టారు. ఇద్దరి ఎదుగుదల కుటుంబ ప్రగతికి బలంగా మారింది. వారి దాంపత్యానికి ప్రధాన బలం ముందే ఏర్పడిన స్నేహం. ఒకరి అభిరుచులను మరొకరు గౌరవించడం, కష్టసుఖాల్లో తోడుగా నిలవడం, భవిష్యత్తు లక్ష్యాలను కలిసి నిర్ణయించుకోవడం వారి అనుబంధాన్ని బలపరిచింది. జీవిత భాగస్వామిని మార్చుకోవడం కాదు.. ఒకరినొకరు అర్థం చేసుకోవడమే తమ బంధానికి పునాదిగా చేసుకున్నారు. చెన్నై నుంచి లండన్.. అక్కడి నుంచి అమెరికా వరకు వారి జీవన ప్రయాణం సాగింది. ప్రదేశాలు, జీవన విధానాలు మారినా పరస్పర సహకారం మాత్రం కొనసాగింది. ఉద్యోగ బాధ్యతలు పెరిగినా, కొత్త వాతావరణంలో కుటుంబాన్ని నడిపించాల్సి వచ్చినా కలిసి ముందుకు సాగారు. 2006లో కుమారుడు రిషి జన్మించడంతో కుటుంబ బాధ్యతలు మరింత పెరిగాయి. అమెరికాలో చిన్నారిని చూసుకోవడం, ఇంటి వ్యవహారాలు, కుటుంబ అవసరాలను నిర్వహించడం వంటి బాధ్యతలను సరిత స్వీకరించారు. ఆమె త్యాగాలు బహిరంగంగా కనిపించకపోయినా.. కుటుంబ ఎదుగుదల వెనుక ఆమె శ్రమ కీలకంగా నిలిచింది. ఈ గాథలో కులాంతర వివాహం ఒక ముఖ్యమైన మలుపు మాత్రమే. అసలైన ప్రత్యేకత ఆ తర్వాత వారు నిర్మించుకున్న కుటుంబ జీవితంలో ఉంది. కుల భేదాలను బంధానికి అడ్డంకిగా కాకుండా దాటాల్సిన గీతగా చూశారు. కష్టాలను భారంగా కాకుండా కలిసి ఎదుర్కోవాల్సిన పరిస్థితులుగా స్వీకరించారు. ఒకరి కష్టం మరొకరికి బాధ్యతగా.. ఒకరి కల మరొకరికి లక్ష్యంగా మారింది. వివాహం అంటే కలిసి ఒక ఇంట్లో ఉండటం మాత్రమే కాదు.. ఒకరి బలహీనతకు మరొకరు బలంగా నిలవడం, ఒకరి కలలకు మరొకరు అండగా ఉండడం, అవసరమైనప్పుడు సొంత సౌకర్యాలను పక్కనపెట్టి కుటుంబాన్ని ముందుకు నడిపించడం. రాజ్‌కుమార్‌సరిత జీవితం ఈ విలువలకు నిదర్శనంగా నిలిచింది. తొమ్మిదో తరగతిలో



మొదలైన పరిచయం.. జీవిత భాగస్వామ్యంగా మారింది. చిన్న ఇంటి నుంచి మొదలైన ప్రయాణం విద్య, ఉద్యోగం, విదేశీ జీవితం, కుటుంబ బాధ్యతలను దాటి సాగింది. కాలం మారినా వారి బంధానికి పునాదిగా నిలిచిన స్నేహం, గౌరవం, నమ్మకం చెక్కుచెదరలేదు. కులం గీత గీయవచ్చు.. కానీ నిజమైన అనుబంధాన్ని ఆపలేదు. ప్రేమ బంధాన్ని ప్రారంభించవచ్చు.. దాన్ని జీవితాంతం నిలబెట్టేది నమ్మకం, గౌరవం, బాధ్యత. ఇది కేవలం ఒక కులాంతర వివాహ కథ కాదు.. ఒకరినొకరు అర్థం చేసుకుంటూ, కష్టసుఖాల్లో తోడుగా నిలుస్తూ, జీవితాన్ని కలిసి నిర్మించుకున్న దంపతుల జీవన గాథ. ఆ బంధానికి సరైన పేరు'ఋణానుబంధం'.

# మహేశ్వరం జోన్‌లో భారీగా హ్యాషిష్ ఆయిల్ పట్టివేత

**హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి సెప్టెంబర్ 14**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం ఎస్ఓటీ మహేశ్వరం జోన్ టీమ్, కందుకూరు పోలీసులతో కలిసి నిర్వహించిన వాహన తనిఖీల్లో 11 కిలోల హ్యాషిష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ. 1.50 కోట్లు ఉంటుందని పోలీసులు తెలిపారు. సెప్టెంబర్ 11న ఉదయం విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎస్ఓటీ పోలీసులు.. లంబసింగి నుంచి ఖమ్మం, మిర్యాలగూడ, దేవరకొండ, కల్వకుర్తి మీదుగా కందుకూరు వైపు నుంచి హైదరాబాద్‌కు హ్యాషిష్ ఆయిల్ తరలిస్తున్నారన్న సమాచారంతో నిఘా పెట్టారు. శ్రీశైలం హైవేపై నవారు బాలిరెడ్డి ఫంక్షన్ హాల్ వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ‌‌ూా 07 ‌ు 6393 నంబర్ గల మారుతి స్విఫ్ట్ కారును ఆపి తనిఖీ చేశారు. కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని సోదా చేయగా.. 11 పారదర్శక ప్యాకెట్లలో నల్లటి రంగులో ఉన్న పదార్థం గుర్తించారు. అది హ్యాషిష్ ఆయిల్‌గా అనుమానిస్తున్నారు.

మొత్తం 11 కిలోల హ్యాషిష్ ఆయిల్, రెండు మొబైల్ ఫోన్లు, మారుతి స్విఫ్ట్ కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

విచారణలో ప్రధాన నిందితుడు మొరుపోజు రవి వర్మ నల్గొండ జిల్లాకు చెందిన వ్యక్తిగా పోలీసులు తెలిపారు. జీవనోపాధి కోసం కుటుంబంతో హైదరాబాద్‌కు వచ్చి.. చదువును మధ్యలోనే ఆపేశాడని వెల్లడించారు. ఈ క్రమంలో మద్యం,



డ్రగ్స్‌కు బానిసైన రవి వర్మ.. లంబసింగికి చెందిన "బన్నీ" అనే డ్రగ్ సరఫరాదారు/పెడ్లర్‌తో పరిచయం ఏర్పరుచుకున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది...

క్రైమ్ నంబర్ 317/2026 కేసులో నిందితులను అరెస్ట్ చేశారు.

అరెస్టైన వారిలో
మొరుపోజు రవి వర్మ (27),
జార్పుల లోకేష్ అలియాస్ లోకీ (26),
సయ్యద్ సోహైల్ హుస్సేన్ (27) ఉన్నారు.

రవి వర్మ రియల్ ఎస్టేట్‌కు సంబంధించిన ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇతనిపై గతంలో కూడా పలు కేసులు నమోదైనట్లు వెల్లడించారు.

లోకేష్ హోటల్ వ్యాపారం చేస్తుండగా.. మరో నిందితుడు సోహైల్ విద్యార్థిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వీరిలో కొందరు పెడ్లర్ కమ్ కన్స్యూమర్‌లుగా వ్యవహరిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది..

రవి వర్మ 12 కేసుల్లో , వనస్థలిపురం చైతన్యపురి సరూర్నగర్ , సుబేదారి నిందితుడు పై కేసులు నమోదయ్యాయి.

జరుపుల లోకేష్ పై రెండు కేసులు ఉన్నాయి..

చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులను డిసిపి రివార్డు ఇచ్చి అభినందనలు తెలిపారు

ఈ కార్యక్రమంలో ‌ూాెజూా జానకి రెడ్డి ,సిఐ వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బంది ఉన్నారు..

Byte: Dcp Naryan Reddy maheshwaram zone....

# గొల్లవాడలో వైభవంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

## - తొలి రోజు ప్రత్యేక పూజలు..
## - పాడిపంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థన



**గీసుగొండ, సెప్టెంబర్ 14 హైదరాబాద్ ఎస్టేట్:**

గీసుకొండ మండలం ఎలుకుర్తి హవేలీ గ్రామంలోని గొల్లవాడ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణపతికి నవరాత్రి ఉత్సవాలు సోమవారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఉత్సవాల తొలిరోజు అర్చకులు భాగవతుల మోహన్ శర్మ ఆధ్వర్యంలో గణపతికి విశేష పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ గ్రామంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఉత్సవాల ప్రారంభంతో గొల్లవాడలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# వెంకన్న తల్లి సమ్మక్కకు తీవ్ర గాయాలు.. ఐసీయూలో చికిత్స

**హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్**



స్టేషన్‌ఘన్‌పూర్: బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే, స్టేషన్‌ఘన్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి పెరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న) తల్లి పెరుమాండ్ల సమ్మక్క రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లోని ఆమె ఇంటి సమీపంలో రోడ్డుపై వెళ్తుండగా లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ప్రమాదంలో తీవ్ర గాయాలైన సమ్మక్కను వెంటనే వరంగల్‌లోని పోచమ్మైదాన్ సమీపంలోని న్యూ వరంగల్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. సమ్మక్కను పరామర్శించేందుకు బీజేపీ కిసాన్ మోర్చా రఘునాథపల్లి మండల అధ్యక్షులు తోట మహేష్ యాదవ్‌తో పాటు బీజేపీ నాయకులు సిరిగే శ్రీనివాస్, రాజారపు ప్రతాప్ తదితరులు ఆసుపత్రికి చేరుకున్నారు. ఐసీయూలో చికిత్స పొందుతున్న సమ్మక్క ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న)ను కలిసి ధైర్యం చెప్పారు.

# బాధితులకు ఎల్ఓసీ చెక్కులు అందజేసి అండగా నిలిచిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు...

**హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ**



అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా మంజూరైన ఎల్ఓసీ చెక్కులను బాధితులకు అందజేసి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు అండగా నిలిచారు. వర్ధన్నపేట మండలం గుబ్బేట తండాకు చెందిన బానోత్ వెంకటరామ్ నాయక్ చికిత్స నిమిత్తం నిమ్స్ ఆసుపత్రికి రూ. 3 లక్షల ఎల్ఓసీ చెక్కును, దమ్మన్నపేట గ్రామానికి చెందిన అంగడి నర్సమ్మకు 2.50లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం ద్వారా మంజూరు చేపించి బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ఓసీ పత్రాలను హైదరాబాద్ లోని ఎమ్మెల్యే గారి కార్యాలయంలో అందజేశారు. పేదల వైద్య చికిత్సకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే గారు తెలిపారు. ఆపదలో ఉన్న నిరుపేదలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారికి, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సహాయం అందించిన సీఎం రేవంత్ రెడ్డి గారికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపాలిటీ 4,5,వార్డులకు చెందిన నాయకులు కీమా నాయక్, రాజేందర్, మైబు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి సెప్టెంబర్ 14**



రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, టి యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ శ్రీ ఛల్లా నరసింహారెడ్డి అన్న గారి జన్మదిన సందర్భంగా వారి నివాసం లో శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ ఆలయ అర్చకులతో ప్రత్యేక ఆశీర్వచనం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిగళ్ల అజయ్, జిల్లా ఉపాధ్యక్షుడు చింతకింది నవీన్ గౌడ్, జిల్లా కార్యదర్శి డిల్లీ శ్రీధర్, తుక్కుగూడ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బూడిద శ్రీకాంత్ గౌడ్, అనిజిగూడ ఉప సర్పంచి డిల్లీ కృష్ణ, లేమూర్ గ్రామ అధ్యక్షులు మహమూద్ రహీమ్, పహాడీషరీఫ్ మాజీ సర్పంచి అబ్దుల్లా, ఐ ఎన్ టి యు సిజనరల్ సెక్రటరీ అభిషేక్, జల్లపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రశాంత్, కొన్న ఆదిత్య మరియు తదితరులు పాల్గొనడం జరింగింది..

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



## మట్టి వినాయకులతో పర్యావరణ పరిరక్షణ

### - కాలుష్య రహిత వినాయక చవితిని జరుపుకోవాలని సైకిల్ వాకర్స్ అసోసియేషన్ పిలుపు

**హనుమకొండ, సెప్టెంబర్ 14 హైదరాబాద్ ఎస్టేట్:**
వినాయక చవితి సందర్భంగా సైకిల్ వాకర్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా 303 ఆధ్వర్యంలో హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు జంగ గోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ సంప్రదాయాలను కాపాడుకుంటూనే పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించడం ద్వారా వినాయక చవితిని పర్యావరణహితంగా నిర్వహించవచ్చన్నారు. జల, శబ్ద, వాయు కాలుష్యాలకు దూరంగా భక్తిశ్రద్ధలతో పర్వదినాన్ని జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్యదర్శి అనంత్, కోశాధికారి రమేశ్, లక్ష్మయ్య, శ్రీనివాస్, సత్యం, జయప్రసాద్, మహేందర్, ఉపేందర్, చందర్, యోగా సభ్యులు నరహరి, భగవతి, చమన్ తదితరులు పాల్గొన్నారు.

## "డిగ్రీ చేతిలో.. దిక్కుతోచని భవిష్యత్తు ఇక వద్దు!"

### ప్రతి డిగ్రీ విద్యార్థికి ఫ్యూచర్ రోడ్‌మ్యాప్.. ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత : కాసాని శ్రీనివాసరావు గౌడ



**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతిదీ హైదరాబాద్, సెప్టెంబర్ 14**

: వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తెలంగాణ యువత, విద్యార్థులు, నిరుద్యోగులు, కుటుంబాల భవిష్యత్తుపై జై స్వరాజ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీ రాజయోగి కాసాని శ్రీనివాసరావు గౌడ కీలక ప్రకటన చేశారు. డిగ్రీ పూర్తయిన తర్వాత "ఇక ఏంటి?" అనే అయోమయానికి ముగింపు పలికేలా సమగ్ర ఫ్యూచర్ రోడ్‌మ్యాప్ అవసరమని ఆయన అన్నారు.
దీనికి ఐదు కీలక అంశాలు ఆయన ప్రతిపాదించారు. అవి "ప్రతి డిగ్రీ విద్యార్థికి ఫ్యూచర్ రోడ్‌మ్యాప్
చదువు పూర్తయ్యే నాటికే విద్యార్థి సామర్థ్యం, నైపుణ్యాలకు అనుగుణంగా ఉద్యోగం, ఉపాధి, స్వయం ఉపాధి, స్టార్టప్ అవకాశాలతో అనుసంధానం చేయాలి.
మానవ వనరులే తెలంగాణ అసలైన సంపద
యువతను ఉద్యోగాల కోసం ఎదురుచూసే నిరుద్యోగులుగా కాకుండా ఉత్పాదక శక్తులుగా, ఉద్యోగాలు సృష్టించే శక్తులుగా తీర్చిదిద్దాలి.
ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత
ఉద్యోగాలు, చిన్న పరిశ్రమలు, వ్యవసాయం, పశుపోషణ, మత్స్యరంగం, చేతివృత్తులు, వ్యాపారం, సేవా రంగాల ద్వారా కుటుంబాలకు స్థిరమైన ఆదాయ అవకాశాలు కల్పించాలి.
గ్రామాల్లోనే ఉపాధిఅభివృద్ధి
గ్రామీణ యువత పట్టణాలకు వలస వెళ్లకుండా గ్రామాల్లోనే నైపుణ్య శిక్షణ, చిన్న పరిశ్రమలు, గ్రామీణ స్టార్టప్స్, వ్యవసాయ ఆధారిత ఉపాధి అవకాశాలను పెంచాలి.
గ్రామ స్వరాజ్యమే సమగ్ర అభివృద్ధికి మార్గం
"గ్రామానికి అధికారం ప్రజలకు అభివృద్ధి" అనే సూత్రంతో స్థానిక వనరులను స్థానిక ప్రజల అభివృద్ధికి వినియోగించే గ్రామ స్వరాజ్య వ్యవస్థను బలోపేతం చేయాలి".
కాసాని శ్రీనివాసరావు గౌడ మాట్లాడుతూ "డిగ్రీ పూర్తయింది.. ఇక ఏంటి? అనే ప్రశ్న ప్రతి విద్యార్థి నోట రావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. యువత భవిష్యత్తుకు స్పష్టమైన రోడ్‌మ్యాప్, కుటుంబానికి ఆర్థిక భద్రత, గ్రామానికి స్వయం పాలన కల్పించడమే జై స్వరాజ్ పార్టీ లక్ష్యం." అని అన్నారు.
"వినాయకుడి ఆశీస్సులతో విఘ్నాలను తొలగిద్దాం.. నిరుద్యోగాన్ని నిర్మూలిద్దాం.. యువత భవిష్యత్తును నిర్మిద్దాం.. గ్రామ స్వరాజ్యాన్ని సాధిద్దాం!" అని కేఎస్ఆర్ గౌడ పిలుపునిచ్చారు.

## దామోదర్ రెడ్డి గారి సేవలు చిరస్మరణీయం

### తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధికి దామోదర్ రెడ్డి గారి కృషి మరువలేనిది



**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి**
తిరుమలగిరి
సెప్టెంబర్ 14, 2026 । సోమవారం
దివంగత నాయకులు, మాజీ మంత్రివర్యులు శ్రీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారి 74వ జయంతి సందర్భంగా తిరుమలగిరి పట్టణంలోని మాజి తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్సోజు నరేష్ గారి ఆధ్వర్యంలో తిరుమలగిరి చౌరస్తాలో దామన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూర్యాపేట జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు , రాష్ట్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ గారు, హాజరై దామోదర్ రెడ్డి గారి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసేవకు అంకితమైన దామోదర్ రెడ్డి గారి సేవలు, తుంగతుర్తి అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి రాజయ్య రాపాక సోమేశ్ కౌన్సిలర్స్ కాంగ్రెస్ పార్టీనాయకులు తదితరులు పాల్గొన్నారు

## కళాకారుల ఉద్యోగాలపై కాలయాపన వద్దు

### సాంస్కృతిక సారథిలో 1,000 ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలి

### తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు జన్నె యుగేందర్

**హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్**

తెలంగాణ ఉద్యమంలో ఆటపాటలతో ప్రజలను చైతన్యపరిచిన కళాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సాంస్కృతిక సారథిలో 1,000 ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు జన్నె యుగేందర్ డిమాండ్ చేశారు.
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం కళాకారులను ఆదుకుంటామని, ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి, మేనిఫెస్టోలో సైతం పొందుపరిచిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు గడుస్తున్నా ఉద్యోగాల భర్తీపై చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు.
నిన్న జరిగిన శాసనసభలో సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కళాకారులను ఆదుకుంటామని చెప్పడం కేవలం మాటలకే పరిమితం కాకుండా వెంటనే కార్యాచరణ చేపట్టాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు రాష్ట్ర కమిటీ నాయకులతో చర్చించి ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు.
ప్రభుత్వం స్పందించకపోతే 33 జిల్లాల కళాకారులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు, ర్యాలీలు, రాస్తారోకోలు చేపడతామని, అవసరమైతే చలో రవీంద్రభారతిముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామని జన్నె యుగేందర్ హెచ్చరించారు. "తెలంగాణ కోసం



పోరాడిన కళాకారులకు న్యాయం చేయాలి.. కాలయాపన చేయకుండా ఉద్యోగాల భర్తీ చేపట్టాలి" అని ఆయన స్పష్టం చేశారు.

## పాఠశాలలో ఘనంగా వినాయక సంబరాలు

**కౌడిపల్లి హైదరాబాద్ ఎస్టేట్ సెప్టెంబర్ 12**
మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని కుక్కట్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ప్రత్యేక ఏర్పాట్లు చేసి వినాయకుడి విగ్రహాన్ని తయారు చేసి పాఠశాల ఆవరణలో ప్రతిష్ఠించారు.
ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి వినాయకుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు భక్తిశ్రద్ధలతో గణనాథుడిని పూజించి, ఆయన ఆశీస్సులు పొందారు. పాఠశాల ఆవరణలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొని వినాయకుడి విగ్రహాన్ని పాఠశాల పరిసర ప్రాంతాల్లో భక్తిశ్రద్ధలతో ఊరేగించారు.
వినాయకుడి ఊరేగింపు సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు భక్తి గీతాలు, నినాదాలతో సందడి చేశారు. విద్యార్థుల్లో పండుగ పట్ల ఆసక్తి, భక్తి భావం పెంపొందించడంతో పాటు ఐక్యత, సోదరభావం, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంచే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులతో కలిసి పండుగలను నిర్వహించడం ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని వారికి తెలియజేయవచ్చని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.
ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ వినాయక చవితి పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు విద్యలో ఉన్నతంగా రాణించడంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత, పరస్పర సహకారం వంటి మంచి లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, క్రమశిక్షణతో వేడుకల్లో పాల్గొనడం పట్ల ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విట్టల్, సరోజినీ, శిరీష, గ్రామ యువకుడు షకీల్ తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వినాయక సంబరాలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపాయి. పాఠశాల ఆవరణలో నిర్వహించిన పూజా కార్యక్రమం, అనంతరం జరిగిన వినాయకుడి ఊరేగింపు భక్తి శ్రద్ధలతో కొనసాగింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి నిర్వహించిన ఈ వేడుకలు పాఠశాలలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పాయి. సంప్రదాయాలను కొనసాగిస్తూ, విద్యార్థులను సాంస్కృతిక కార్యక్రమాల్లో




భాగస్వాములను చేయడం ద్వారా వారిలో సామాజిక బాధ్యత, ఐక్యతా భావం పెంపొందుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. వినాయక చవితి వేడుకలు విజయవంతంగా నిర్వహించడంతో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## కరెంటు సరిగ్గా రావట్లేదని రైతుల భారీ ధర్నా

### విద్యుత్ సరఫరా మెరుగుపరచాలని డిమాండ్

**కౌడిపల్లి హైదరాబాద్ ఎస్టేట్ సెప్టెంబర్ 11:**
మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం వెంకట్రావుపేట్ చౌరస్తాలో విద్యుత్ కోతలు, కరెంటు సరఫరా సక్రమంగా లేకపోవడాన్ని నిరసిస్తూ రైతులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ధర్నాలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. వ్యవసాయానికి అత్యంత కీలకమైన సమయంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలకు నీరు అందించేందుకు విద్యుత్‌పై ఆధారపడుతున్న రైతులకు తరచూ కరెంటు కోతలు విధించడం వల్ల సాగు పనులు ముందుకు సాగడం లేదని తెలిపారు. విద్యుత్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.
పంటలకు అవసరమైన సమయంలో విద్యుత్ అందకపోవడంతో బోర్లు, వ్యవసాయ మోటార్లు పనిచేయక రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే వ్యవసాయ పెట్టుబడులు పెరిగి





రైతులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో విద్యుత్ సమస్యలు మరింత భారంగా మారుతున్నాయని అన్నారు. ప్రభుత్వం, సంబంధిత విద్యుత్ అధికారులు స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.
ధర్నాలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రామ గౌడ్ మాట్లాడుతూ.. రైతుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించాలని కోరారు. వ్యవసాయానికి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాల్సిన అవసరం ఉందని, తరచూ విద్యుత్ కోతలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సరఫరాలో అంతరాయాలను తొలగించి, నాణ్యమైన విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు.
విద్యుత్ సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించకపోతే రైతుల పక్షాన మరింత పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. రైతుల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.
ఈ ధర్నా కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, యువజన నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వెంకట్రావుపేట్ చౌరస్తాలో రైతులు పెద్ద ఎత్తున చేరడంతో కొంతసేపు సందడి వాతావరణం నెలకొంది.రైతులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలి.. వ్యవసాయానికి ఇబ్బందులు లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని ధర్నాలో పాల్గొన్న రైతులు, నాయకులు డిమాండ్ చేశారు.

## భక్తితో వినాయక పూజ.. పర్యావరణంపై అవగాహన

### - మట్టి విగ్రహాలతో పండుగ నిర్వహణకు దాస్యం వినయ్ భాస్కర్ పిలుపు

**బాలసముద్రం, సెప్టెంబర్ 14 హైదరాబాద్ ఎస్టేట్:**

వినాయక చవితిని పురస్కరించుకుని బాలసముద్రంలోని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా కార్యాలయంలో వినాయక విగ్రహ ప్రతిష్ఠాపన, ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని సూచించారు. పండుగ సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించడం ద్వారా చెరువులు, కాలువలు, నదులు వంటి జలవనరులను కాలుష్యం నుంచి కాపాడుకోవచ్చన్నారు. భక్తి, సంప్రదాయాలతో పాటు ప్రకృతి పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని,



ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని దాస్యం వినయ్ భాస్కర్ ఆకాంక్షించారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
hyderabadestate.co.in
15 సెప్టెంబర్ మంగళవారం 2026

# క్రైస్తవ సమాజం అభివృద్ధికి దీపక్ జాన్ కృషి అభినందనీయం

## - బూసన్న గారి స్వామి

## క్రైస్తవుల సంక్షేమం కోసం ప్రభుత్వంతో చర్చించి పథకాల, నిధులు సాధించిన క్రిస్టియన్ నాయకులు బుసన్న గారి స్వామి



**( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి సెప్టెంబర్ 14:)**

మహేశ్వరం తెలంగాణలో క్రైస్తవ సమాజం సంక్షేమం, అభివృద్ధి కోసం క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్‌గా దీపక్ జాన్ చేసిన కృషి అభినందనీయమని క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం క్రైస్తవుల సమస్యలు, సంక్షేమ పథకాల అమలు కోసం ప్రభుత్వంతో నేరుగా చర్చించి నిధులు, పథకాలు సాధించిన నాయకుడిగా దీపక్ జాన్ నిలిచారని కొనియాడారు. క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం దీపక్ జాన్ ముఖ్యమంత్రి, ప్రభుత్వ పెద్దలతో నేరుగా చర్చిస్తూ క్రైస్తవ సమాజానికి అవసరమైన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పథకాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారని తెలిపారు. గతంలో క్రిస్టియన్ కార్పొరేషన్‌కు సంబంధించిన పథకాలు, నిధులు ఉన్నప్పటికీ అవి క్రైస్తవ సమాజానికి విస్తృతంగా అందుబాటులోకి రాలేదని, అనేక మందికి వాటి గురించి కూడా తెలియని పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు. దీపక్ జాన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత పరిస్థితిలో మార్పు వచ్చిందని, చర్చిల నిర్మాణాలకు ఆర్థిక సహాయం, క్రైస్తవ మహిళలకు ఆర్థిక చేయూత, క్రిస్మస్ పండుగ నిర్వహణకు ప్రత్యేక నిధులు వంటి పలు కార్యక్రమాలు అమలులోకి వచ్చాయని తెలిపారు. ముఖ్యంగా మైనార్టీ విద్యార్థుల విదేశీ విద్యకు సంబంధించిన ఓవర్సీస్ స్కాలర్‌షిప్ సహాయంగా రూ.76.1 కోట్ల నిధుల విడుదలకు కృషి చేయడం దీపక్ జాన్ సేవలకు నిదర్శనమని స్వామి అన్నారు. క్రైస్తవ విద్యార్థులకు ఉన్నత విద్య, విదేశీ విద్య అవకాశాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంతో పాటు, క్రైస్తవ సమాజానికి అవసరమైన పథకాలను గుర్తించి వాటి అమలు కోసం నిరంతరం ప్రభుత్వంతో చర్చించడం అభినందనీయమని పేర్కొన్నారు. క్రైస్తవుల సమస్యలను కేవలం సమావేశాల్లో ప్రస్తావించడం కాకుండా, వాటికి పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వంతో పోరాడి నిధులు, సంక్షేమ పథకాలు సాధించడంలో దీపక్ జాన్ ముందున్నారని అన్నారు. ఆయన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాతే ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్రైస్తవ సమాజానికి మరింత చేరువయ్యాయని తెలిపారు. "క్రైస్తవ సమాజం దీపక్ జాన్ సేవలను ఎన్నటికీ మరువదు. క్రైస్తవుల సంక్షేమం కోసం అవసరమైన పథకాలు, నిధులను ప్రభుత్వం నుంచి సాధించి ప్రజలకు అందిస్తున్న ఇలాంటి నాయకత్వం గతంలో అరుదుగా కనిపించింది. తెలంగాణలోని క్రైస్తవ సమాజం ఆయనను తమ గుండెల్లో పెట్టుకుంటుంది" అని క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు.

క్రైస్తవ సమాజ అభివృద్ధి కోసం మరిన్ని సంక్షేమ పథకాలు, విద్యా అవకాశాలు, ఆర్థిక సహాయ కార్యక్రమాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఈనెల 10 నుండి 17 వరకు జరిగే వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవ సభలు జయప్రదం చేయండి.

## పెద్దాపురం భాస్కర్ జిల్లా సహాయ కార్యదర్శి.

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి.

మేడ్చల్ మల్కాజిగిరి

భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరవనిత అగ్ని కణం చిట్యాల ఐలమ్మ గారి 41వ వర్ధంతి సభలు నిర్వహిస్తున్నాము. ఆనాడు ధోరలు, జాగిర్దారులు, పటేల్ పట్వారి వ్యవస్థ గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి వివిధ వృత్తిదారులని పేదలని వెట్టి చాకిరి చేయాలని పట్టిపీడించిన రోజులు, నిజాం సర్కార్ ఆంక్షలు అమలు చేస్తూ వృత్తిదారుల పైన పేదలపైన భారాలు మోపుతున్న సందర్భంగా పాలకుర్తి గడ్డ నుంచే తిరుగుబాటు మొదలై యావత్తు తెలంగాణ మొత్తం అగ్గి రవ్వలాగా రగులుకొని నిజాం సర్కారు పాలను కూల్చి దొరల పెత్తనాన్ని దించి కష్టజీవులకు స్వేచ్ఛ స్వాతంత్రం ఇచ్చినటువంటి పోరాటం అది ఆ పోరాట ఫలితంగా 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచబడింది.వెట్టిచాకిరి రద్దయింది, భూసంస్కరణ చట్టం సాధించబడింది దున్నేవాడికి భూమి అందరూ సమానంగా జీవించే హక్కు 2000 గ్రామాలలో గ్రామ రాజ్యాలు 5000 మంది అమరులైన ఆ పోరాటం మన పాలకుర్తి గడ్డ ఎంతో పేరు ప్రఖ్యాతలు గాంచినటువంటి గడ్డ.

స్వతంత్రం వచ్చి 80 ఏళ్లు గడుసున్న రజకులపై మారని కులవివక్షత.

నేడు పాలక ప్రభుత్వాలు ఏర్పడిన తర్వాత 80 ఏళ్ల స్వతంత్ర కాలంలో రజక వృత్తిదారుల పైన పేదల పైన పెత్తందారుల దాడులు దౌర్జన్యాలు, సాంఘిక బహిష్కరణలు, అత్యాచారాలు, పరంపర కొనసాగుతూనే ఉన్నాయి. కులం పేరుతో వివక్షత పౌర హక్కులను కాలరాస్తున్నటువంటి పరిస్థితులు,నేడు గ్రామీణ ప్రాంతంలో కొనసాగుతా ఉన్నాయి. నేటి సమాజంలో ఐలమ్మ ఆశయాల కోసం, ఐలమ్మ చూపిన బాటలో పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.

కులాంత్ర వివాహాలు చేసుకుంటే దాడులు చేసి హత్యలు చేస్తా ఉన్నారు. ఈ నేపథ్యంలో రజక వృత్తిదారుల పైన రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కాలంలో అనేక దాడులు దౌర్జన్యం జరిగాయి.నాగర్ కర్నూలు జిల్లా కొమ్మెరలో ఆరు నెలల పసిపాప అత్యకు గురైంది ఖమ్మం పట్టణంలో మైనర్ బాలిక పైన అత్యాచారం చేశారు. రంగారెడ్డి జిల్లా షాబాదులో మూడు హత్యలు జరిగాయి. చౌదర్పల్లి లో గ్రామ సర్పంచ్ పైన దాడి జరిగింది. ఇలా అనేక జిల్లాలో నిత్యం దాడులు, అత్యాచారాలు, కొనసాగుతు ఉన్నాయి. వీటి నుంచి రక్షణ కోసం, సామాజిక భద్రత కోసం, "ప్రత్యేక చట్టం " రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం (TRVS) మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా



**పెద్దాపురం భాస్కర్ సెల్ :- 9381722027**

# బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక పూజ

**కౌడిపల్లి హైదరాబాద్ ఎస్టేట్ సెప్టెంబర్ 14**



మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని భుజరంపేట్ గ్రామంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని బజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో వినాయక పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.వినాయక చవితి సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. బజరంగ్ దళ్ యూత్ సభ్యులు ముందస్తు ఏర్పాట్లు చేసి వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.

అనంతరం వేదమంత్రాలు, భక్తి శ్రద్ధల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడు గ్రామ ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, శాంతి ప్రసాదించాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వినాయక చవితి పండుగను గ్రామ ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. యువత ఆధ్వర్యంలో ఇలాంటి ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గ్రామంలో ఐక్యత మరింత పెరుగుతుందని పేర్కొన్నారు.

పండుగ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ యూత్ సర్పంచ్ పట్లలో శ్రీనివాస్, ఉపసర్పంచ్ కౌడిపల్లి గోపాల్, సంద్రు యాదగిరి, నాయికోటి లింగం, దండు మణికంఠ, బీరప్ప సత్యనారాయణ,నర్సింలు తదితరులు పాల్గొన్నారు. అలాగే బజరంగ్ దళ్ యూత్ సభ్యులు, గ్రామ యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వినాయక పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్యాంసుందర్ అన్న జన్మదిన శుభాకాంక్షలు




**కౌడిపల్లి, హైదరాబాద్ ఎస్టేట్, సెప్టెంబర్ 14**

మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని బుజరంపేట్ ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నాయికోటి శ్యాంసుందర్ అన్న జన్మదినం సందర్భంగా శ్రీశైలం ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంద్రు శ్రీశైలం రిపోర్టర్ మాట్లాడుతూ నాయికోటి శ్యాంసుందర్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలకు సేవ చేయాలని కోరుకున్నారు.

# మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ అన్న జన్మదిన శుభాకాంక్షలు




**కౌడిపల్లి, హైదరాబాద్ ఎస్టేట్, సెప్టెంబర్ 14**

మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని బుజరంపేట్ ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నాయికోటి శ్యాంసుందర్ అన్న జన్మదినం సందర్భంగా మల్లేశం, సుమన్ గౌడ్ ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మల్లేశం, సుమన్ గౌడ్ మాట్లాడుతూ నాయికోటి శ్యాంసుందర్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలకు సేవ చేయాలని కోరుకున్నారు.

# 'అలయ్ బలయ్'కి రండి..

## చంద్రబాబును కలిసి ఆహ్వానించిన దత్తన్న



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ సోమవారం సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని చంద్రబాబు నివాసంలో మర్యాదపూర్వకంగా జరిగిన ఈ భేటీలో, అక్టోబర్ 22న నిర్వహించే ప్రతిష్ఠాత్మక 'అలయ్ బలయ్' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని చంద్రబాబును దత్తాత్రేయ ప్రత్యేకంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ.. దశాబ్దాలుగా తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని, ఆత్మీయతను చాటుతున్న 'అలయ్ బలయ్' విశిష్టతను చంద్రబాబుకు వివరించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆయనకు అందజేశారు. దత్తాత్రేయ ఆహ్వానం పట్ల చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. వేడుకకు తప్పకుండా హాజరవుతానని తెలిపారు. దత్తాత్రేయ మాట్లాడుతూ, "అలయ్-బలయ్ వేదిక తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు మరియు సమాజంలోని వివిధ వర్గాల మధ్య సోదరభావాన్ని పెంపొందించే వేదిక" అని పేర్కొన్నారు.ఈ సమావేశంలో కేవలం ఆహ్వానం మాత్రమే కాకుండా, రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సంబంధాల బలోపేతంపైనా ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించుకున్నారు. ఉభయ రాష్ట్రాల మధ్య స్నేహపూర్వక వాతావరణం, ఉమ్మడి ప్రయోజనాలు, తెలుగు ప్రజల ఐక్యత, పరస్పర సహకారం వంటి కీలక అంశాలు వీరి మధ్య చర్చకు వచ్చాయి.

# తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు వైభవంగా అంకురార్పణ



కలియుగ వైకుంఠం తిరుమల క్షేత్రంలో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు సోమవారం సాయంత్రం వైభవంగా అంకురార్పణ జరిగింది. సెప్టెంబర్ 15 నుంచి 23వ తేదీ వరకు అత్యంత వైభవంగా జరగనున్న ఈ ఉత్సవాలకు ఈ కార్యక్రమంతో శాస్త్రోక్తంగా బీజం పడింది.

వైఖానస ఆగమశాస్త్రం ప్రకారం బ్రహ్మోత్సవాలు ఎలాంటి విఘ్నాలు లేకుండా విజయవంతంగా జరగాలని సంకల్పించుకుని ఈ అంకురార్పణను నిర్వహిస్తారు. దీనిలో భాగంగా తొలుత శ్రీవారి సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనుల వారిని ఆలయ మాడ వీధుల్లో ఊరేగించారు. అనంతరం యాగశాలలో అర్చకులు ప్రత్యేక పూజలు చేపట్టారు. భూమాతకు పూజలు చేసి, పుట్టమన్నును సేకరించి అందులో నవధాన్యాలను నాటారు. ఈ ప్రక్రియనే బీజారోపణం లేదా అంకురార్పణం అని పిలుస్తారు.మంగళవారం సాయంత్రం మీన లగ్నంలో ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు అధికారికంగా ప్రారంభమవుతాయి. తొమ్మిది రోజుల పాటు శ్రీ మలయప్ప స్వామి వారు వివిధ వాహనాలపై విహరిస్తూ భక్తులకు దర్శనమిస్తారు. చివరి రోజైన సెప్టెంబర్ 23న చక్రస్నానంతో ఈ మహా వేడుక ముగుస్తుంది. ఈ ఉత్సవాల కోసం టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది.

RNI No Tel / 2012 /4241
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in

## అనంతపురం జిల్లాలో చిరుతల బీభత్సం.. టమాటా పంటలో ఏడు జింకల బలి



అనంతపురం జిల్లాలో ఓ దారుణ ఘటన చోటుచేసుకుంది. రెండు చిరుతపులులు దాడి చేసి ఏడు జింకలను హతమార్చాయి. జిల్లాలోని అనంతపురం రూరల్ మండలం, తాటిచర్ల గ్రామంలో జరిగిన ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పంటను కాపాడుకోవడానికి వేసిన కంచెనే జింకల పాలిట మృత్యుపాశంగా మారడం విషాదకరం.వివరాల్లోకి వెళితే, తాటిచర్ల గ్రామానికి చెందిన నరసింహారెడ్డి అనే రైతు తన పొలంలో టమాటా పంట సాగు చేస్తున్నారు. వన్యమృగాల నుంచి పంటను కాపాడుకునేందుకు తోట చుట్టూ కంచె ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో, సమీప అటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఏడు జింకల మంద టమాటాలను తినేందుకు తోటకు మరోవైపు నుంచి లోపలికి ప్రవేశించింది. అయితే, అదే సమయంలో వాటిని వెంబడిస్తూ రెండు చిరుతపులులు కూడా తోటలోకి చొరబడ్డాయి.చిరుతలను చూసి భయపడిన జింకలు ప్రాణభయంతో బయటకు పారిపోయేందుకు ప్రయత్నించాయి. కానీ, చుట్టూ కంచె ఉండటంతో వాటికి మార్గం కనిపించలేదు. ఇదే అదునుగా భావించిన చిరుతలు, కంచెలో చిక్కుకుపోయిన జింకలపై దాడి చేసి, ఏడింటినీ హతమార్చాయి. ఉదయం పొలానికి వెళ్లిన రైతు నరసింహారెడ్డి, జింకల కళేబరాలను చూసి దిగ్భ్రాంతికి గురయ్యారు. వెంటనే ఆయన అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు.సంఘటనా స్థలానికి చేరుకున్న అటవీశాఖ సిబ్బంది, మృతిచెందిన జింకలకు పోస్టుమార్టం నిర్వహించి వివరాలు సేకరించారు. ఈ ఘటనతో తాటిచర్ల గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. తమ గ్రామానికి సమీపంలో చిరుతలు స్వేచ్ఛగా సంచరిస్తుండటంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. వీలైనంత త్వరగా ఆ చిరుతలను బంధించి, తమకు రక్షణ కల్పించాలని వారు అధికారులను కోరుతున్నారు.

## ధీరజ్ విజయం భారత క్రీడారంగంలో స్వర్ణాక్షర ఘట్టం

### : పవన్ కల్యాణ్



మెక్సికోలోని సాల్టిల్లో వేదికగా ముగిసిన 'ఆర్చరీ ప్రపంచ కప్ ఫైనల్ 2026'లో రికర్వ్ పురుషుల విభాగంలో చారిత్రాత్మక స్వర్ణ పతకం సాధించిన ఆంధ్రప్రదేశ్ ఆర్చర్ ధీరజ్ బొమ్మదేవరకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఆయన స్పందిస్తూ... ఈ విజయం భారత ఆర్చరీ చరిత్రలోనే ఒక నూతన అధ్యాయానికి నాంది పలికిందని కొనియాడారు.చిన్నతనంలోనే విజయవాడలో ఆర్చరీ ప్రయాణాన్ని ప్రారంభించి, స్వయంకృషి, క్రమశిక్షణతో అంతర్జాతీయ క్రీడా శిఖరాలను చేరుకున్న ధీరజ్ ప్రయాణం దేశంలోని కోట్లాది మంది యువతకు ప్రేరణగా నిలుస్తుందని ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. అత్యంత ఒత్తిడితో కూడిన వాతావరణంలో జపాన్ క్రీడాకారుడు జున్యా నకానిషిపై షూట్-ఆఫ్‌లో సాధించిన ఈ విజయం, ధీరజ్ అద్భుతమైన సంయమనం, గురి తప్పని కచ్చితత్వానికి నిదర్శనమని అభినందించారు. ప్రపంచ కప్ ఫైనల్‌లో స్వర్ణం నెగ్గిన తొలి భారతీయ పురుష రికర్వ్ ఆర్చర్‌గా త్రివర్ణ పతాకాన్ని ప్రపంచ వేదికపై సగర్వంగా ఎగురవేసి, భారతావనికి గర్వకారణంగా నిలిచాడని కొనియాడారు.

## వైఎస్ రాజశేఖరరెడ్డి మేనత్త కమలమ్మ కన్నుమూత



దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. వైఎస్సార్ మేనత్త వైఎస్ కమలమ్మ (వైఎస్ రాజారెడ్డి సోదరి) కన్నుమూశారు. ఆమె వయసు 88 సంవత్సరాలు. కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమె, మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం అమెరికా వెళ్లి అక్కడే ఉంటున్న కుమార్తె మెర్సీ నివాసంలో ఉంటూ చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలోనే ఆమె ఆరోగ్య పరిస్థితి మరింత క్షీణించడంతో అమెరికాలోనే తుదిశ్వాస విడిచారు. ఇటీవల ఆమె అనారోగ్యం పాలైన సమయంలో వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ దంపతులు పులివెందులలో ఆమెను నేరుగా కలిసి పరామర్శించారు.అమెరికాలో కన్నుమూసిన వైఎస్ కమలమ్మ భౌతికకాయాన్ని స్వగ్రామమైన పులివెందులకు తరలించేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. పులివెందులలోని వైఎస్సార్ సమాధుల తోటలో ఆమె అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు సమాచారం. కమలమ్మ ఆకస్మిక మృతి పట్ల వైఎస్సార్ భార్య వైఎస్ విజయమ్మ, వైఎస్ జగన్ దంపతులు, వైఎస్ షర్మిల, కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డితో పాటు వైఎస్సార్ కుటుంబ సభ్యులు, అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## కోనసీమ బిడ్డకు అరుదైన గౌరవం..

### పట్నా హైకోర్టు సీజేగా నియామకం



తెలుగు మూలాలున్న జస్టిస్ వల్లూరి కామేశ్వరరావు పట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం పట్నాలోని లోక్ భవన్‌లో జరిగిన అధికారిక కార్యక్రమంలో బిహార్ గవర్నర్ సయ్యద్ హస్నైన్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరితో పాటు ఇతర ప్రముఖులు హాజరయ్యారు.జస్టిస్ కామేశ్వరరావు ఆంధ్రప్రదేశ్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పొన్నమండ గ్రామానికి చెందినవారు. 1965 ఆగస్టు 7న అమలాపురంలో జన్మించిన ఆయన, తండ్రి వాసుదేవమూర్తి ఉద్యోగరీత్యా ఢిల్లీలో స్థిరపడటంతో అక్కడే విద్యాభ్యాసం పూర్తి చేశారు. 1990లో ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రంలో పట్టా పొందిన ఆయన, 1991లో న్యాయవాదిగా తన వృత్తిని ప్రారంభించారు.2010లో ఢిల్లీ హైకోర్టు ఆయన్ను సీనియర్ అడ్వకేట్‌గా గుర్తించింది. అనంతరం 2013 ఏప్రిల్ 17న ఢిల్లీ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన ఆయన, 2015 మార్చిలో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఆ తర్వాత కర్ణాటక హైకోర్టుకు బదిలీపై వెళ్లి, అక్కడ తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగానూ సేవలందించారు. తిరిగి ఢిల్లీ హైకోర్టులో పనిచేసిన ఆయన, తాజాగా పట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నత బాధ్యతలు చేపట్టారు.తమ ప్రాంతానికి చెందిన న్యాయమూర్తి పట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించడంపై కోనసీమ జిల్లాలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# శ్రీవారి గరుడ సేవకు చెన్నై గొడుగులు.. ఇది 190 ఏళ్ల ఆనవాయతీ!



తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలంటే కనుల పండుగే. అందులోనూ గరుడ సేవ అత్యంత ప్రధాన ఘట్టం. ఆ గరుడ వాహనంపై ఊరేగే మలయప్ప స్వామిని అలంకరించే పవిత్ర గొడుగులకు, తమిళనాడు రాజధాని చెన్నైకి మధ్య విడదీయరాని బంధం ఉంది. దాదాపు రెండు శతాబ్దాలుగా ఈ సంప్రదాయం ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగుతుండటం విశేషం.ఈ గొడుగుల సమర్పణ వెనుక చెన్నై సమీపంలోని తిరునిన్రావూర్‌కు చెందిన భక్తుల అనన్య సామాన్యమైన భక్తి ఉంది. సుమారు 190 సంవత్సరాల క్రితం వారు ఈ కైంకర్యాన్ని ప్రారంభించారు. గరుడ సేవ రోజున స్వామివారికి ఎండ, వాన వంటివి తగలకుండా ఈ మంగళకరమైన గొడుగులను అలంకరించడం ఆనవాయతీగా వస్తోంది. ఈ సేవను ప్రస్తుతం చెన్నైలోని 'హిందూ ధర్మార్థ సమితి శ్రీ భాష్యకార కైంకర్య ట్రస్ట్' భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తోంది. భగవత్ రామానుజుల సిద్ధాంతాలను అనుసరిస్తూ స్వామివారికి సేవ చేయడమే ఈ ట్రస్ట్ లక్ష్యం.ప్రతి ఏటా బ్రహ్మోత్సవాల కోసం మొత్తం 11 గొడుగులను అత్యంత నియమ నిష్టలతో తయారు చేస్తారు. వీటి తయారీలో పాలుపంచుకునే కళాకారులు ఉపవాసం ఉండి, నిరంతరం భగవన్నామ స్మరణ చేస్తూ వీటిని రూపొందిస్తారు. 7 నుంచి 9 అడుగుల వ్యాసంతో ఉండే ఈ గొడుగులకు మేలైన పాప్లిన్ వస్త్రాన్ని, వెదురు ఫ్రేమ్‌ను వాడతారు. ఎరుపు, పసుపు రంగు లేసులు, వెల్వెట్ క్లాత్‌తో అలంకరించి, పైన బంగారు వర్ణపు కలశాన్ని అమరుస్తారు.ఈ గొడుగుల యాత్ర చెన్నై వీధుల్లో వైభవంగా మొదలవుతుంది. వేలాది మంది భక్తులు వీటిని దర్శించుకుని కానుకలు సమర్పిస్తారు. యాత్రలో భాగంగా ముందుగా రెండు గొడుగులను తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారికి సమర్పిస్తారు. మిగిలిన 9 గొడుగులు అలిపిరి మార్గం ద్వారా తిరుమలకు చేరుకుంటాయి. ప్రతి ఏటా గరుడ సేవకు ఒకరోజు ముందు వీటిని తిరుమల మాడ వీధుల్లో ఊరేగించి, అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులకు అధికారికంగా అందజేస్తారు. ఇలా చెన్నైలో మొదలైన ఈ ఆధ్యాత్మిక యాత్ర, తిరుమల బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టానికి సంపూర్ణతను చేకూరుస్తుంది.

## కుటుంబంతో కలిసి సీఎం చంద్రబాబు పూజలు.. రాష్ట్రాభివృద్ధికి విఘ్నాలు తొలగాలని ప్రార్థన



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా, రాష్ట్రాభివృద్ధికి ఎదురయ్యే విఘ్నాలన్నీ తొలగిపోయి, ఆంధ్రప్రదేశ్ సుభిక్షంగా ఉండాలని ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.కుటుంబ సభ్యులతో కలిసి గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలు చేయడం గొప్ప ఆధ్యాత్మిక అనుభూతినిచ్చిందని చంద్రబాబు పేర్కొన్నారు. జ్ఞానానికి, వివేకానికి, విజయానికి గణపతి ప్రతీక అని, ఏ శుభకార్యాన్నైనా వినాయక పూజతో ప్రారంభించడం మన సాంప్రదాయమని ఆయన గుర్తుచేశారు.

విఘ్నాలను తొలగించి సన్మార్గం చూపే చవితి వేడుకలు సామాజిక స్పృహను, ఐక్యతను నేర్పిస్తాయని సీఎం అన్నారు. సమాజాన్ని సన్మార్గంలో నడిపించడంలో ధార్మిక కార్యక్రమాలు కీలకపాత్ర పోషిస్తాయని, మన సంస్కృతికి, ఆధ్యాత్మిక చైతన్యానికి చవితి వేడుకలు ప్రతీకగా నిలుస్తాయని వివరించారు.వినాయకుడి ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని, తెలుగు జాతి వర్ధిల్లేలా ఆనందంగా ఉండాలని గణనాథుడిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ఆయన వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

## భారత్ ప్రతిష్ఠను పెంచిన బ్రిక్స్ సదస్సు..

### ప్రధాని మోదీకి చంద్రబాబు, పవన్ కితాబు



న్యూఢిల్లీ వేదికగా 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సును భారత్ విజయవంతంగా నిర్వహించడంపై ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ చారిత్రక ఘట్టంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వారు అభినందనలు తెలిపారు. ప్రపంచ వేదికపై భారత్ స్వరం గతంలో కంటే ఇప్పుడు మరింత ఆత్మవిశ్వాసంతో, గౌరవంతో వినిపిస్తోందని చంద్రబాబు నాయుడు అభిప్రాయపడ్డారు.సోమవారం చంద్రబాబు 'ఎక్స్ (ట్విట్టర్)' వేదికగా స్పందిస్తూ, "ప్రపంచవ్యాప్తంగా కీలక మార్పులు చోటుచేసుకుంటున్న ఈ సమయంలో, ప్రపంచంలోని కొన్ని ప్రముఖ ఆర్థిక వ్యవస్థలను ఒకచోట చేర్చి భారత్ 18వ బ్రిక్స్ సదస్సును విజయవంతంగా నిర్వహించడం నాకు చాలా ఆనందాన్నిచ్చింది" అని పేర్కొన్నారు. బలమైన బహుళపాక్షిక సంస్థలు, పటిష్టమైన సరఫరా గొలుసులు, ఆవిష్కరణలు, సుస్థిర అభివృద్ధి, వర్ధమాన దేశాల మధ్య సహకారం వంటి అంశాలపై 'న్యూఢిల్లీ డిక్లరేషన్' దృష్టి సారించడం ఎంతో కీలకమని ఆయన అన్నారు. భవిష్యత్ దశాబ్దాలలో ప్రపంచ వృద్ధిని, శ్రేయస్సును నిర్దేశించే అంశాలు ఇవేనని ఆయన వివరించారు. విభిన్న దృక్పథాలు కలిగిన దేశాలు సైతం ఒకచోట చేరి, నిర్మాణాత్మకంగా చర్చించి, ఉమ్మడి ప్రయోజనాల కోసం పాటుపడే ఒక విశ్వసనీయ వేదికగా నేటి భారత్ నిలిచిందని చంద్రబాబు అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రయోజనాలను కాపాడుతూనే, ఏకాభిప్రాయాన్ని సాధించగల ఈ సామర్థ్యం, ప్రపంచ వేదికపై భారత్ పెరుగుతున్న ఆర్థిక బలానికి, ప్రతిష్టకు నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ చరిత్రాత్మక సదస్సులో ప్రధాని మోదీ నాయకత్వాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా బ్రిక్స్ సదస్సు విజయంపై స్పందించారు. న్యూఢిల్లీలో 18వ బ్రిక్స్ సదస్సు విజయవంతంగా ముగియడం భారత్‌కు గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ జనాభాలో దాదాపు 50 శాతం, ప్రపంచ జీడీపీలో 40 శాతం వాటా కలిగిన బ్రిక్స్ కూటమికి ప్రపంచ ఆర్థిక, భౌగోళిక రాజకీయాలను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర ఉందని అన్నారు. "స్థిరత్వం, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత కోసం నిర్మాణం" అనే థీమ్‌తో ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ బ్రిక్స్ ఛైర్‌షిప్‌ను విజయవంతంగా నడిపించిందని జనసేన అధినేత కొనియాడారు.ఈ సదస్సు విజయం కోసం కృషి చేసిన ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, దౌత్యవేత్తలు, అధికారులు, ప్రతి బృందానికి పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. ఆర్థిక సహకారం, వాణిజ్యం, పెట్టుబడులు, సరఫరా గొలుసులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆవిష్కరణలు, ఇంధన, ఆహార భద్రత వంటి అంశాలపై ఈ సదస్సు మరింత సహకారానికి బాటలు వేసిందని అన్నారు. శాంతిభద్రతలు, ఉగ్రవాద నిర్మూలన, వాతావరణ మార్పులపై పోరాటం, గ్లోబల్ సౌత్ వాణిని బలోపేతం చేయడం వంటి ఉమ్మడి లక్ష్యాలను ఇది పునరుద్ఘాటించిందని వివరించారు. భారత్ బ్రిక్స్ ఛైర్‌షిప్ మరోసారి ప్రపంచ వేదికపై మన దేశం యొక్క పెరుగుతున్న ఆత్మవిశ్వాసాన్ని, నిర్మాణాత్మక నాయకత్వాన్ని ప్రదర్శించిందని పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు.

## 'జి.డి. నాయుడు' బయోపిక్ చూశాను.. అద్భుతం: నారా లోకేశ్







విఖ్యాత ఆవిష్కర్త, పారిశ్రామికవేత్త జి.డి. నాయుడు జీవితం ఆధారంగా తెరకెక్కిన చిత్రాన్ని వీక్షించిన ఏపీ మంత్రి నారా లోకేశ్, ఆయనపై ప్రశంసల వర్షం కురిపించారు. జి.డి. నాయుడుని "భారతదేశపు ఎడిసన్"గా అభివర్ణించిన లోకేశ్, ఆయన తన కాలం కన్నా దశాబ్దాల ముందుచూపుతో ఆలోచించిన గొప్ప దార్శనికుడని కొనియాడారు. ఈ మేరకు ఆయన తన అభిప్రాయాలను పంచుకున్నారు."అద్భుతమైన వ్యక్తి జి.డి. నాయుడు జీవితంపై తీసిన సినిమా చూశాను. ఆయన అసలైన 'భారతదేశపు ఎడిసన్'. తన కాలం కన్నా ఎంతో ముందున్న దార్శనికత కలిగిన ఆవిష్కర్త, పారిశ్రామికవేత్త" అని లోకేశ్ పేర్కొన్నారు. ఇలాంటి గొప్ప వ్యక్తుల కథలు దక్షిణాది వారసత్వ సంపదలో భాగమని ఆయన అభిప్రాయపడ్డారు.ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల మధ్య చారిత్రక, సాంస్కృతిక, ఆర్థిక బంధాలు చాలా బలమైనవని లోకేశ్ గుర్తుచేశారు. జి.డి. నాయుడు వంటి వారి స్ఫూర్తిదాయక జీవిత గాథలు దక్షిణాదిలో పాతుకుపోయిన పారిశ్రామిక, ఆవిష్కరణల వారసత్వానికి నిదర్శనమని అన్నారు. ఈ తరహా అసాధారణమైన జీవిత కథలను మన సినిమా వెండితెరపైకి తీసుకురావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు."మనకంటే ముందు కలలు కని, కొత్త ఆవిష్కరణలు చేసి, దేశ నిర్మాణంలో పాలుపంచుకున్న మార్గదర్శకుల గురించి నేటి యువతరం తప్పకుండా తెలుసుకోవాలి. ఇలాంటి చిత్రాలు వారికి స్ఫూర్తినిస్తాయి" అని లోకేశ్ తెలిపారు. గొప్ప వ్యక్తుల జీవితాలను నేటి తరానికి తెలియజేస్తున్న చిత్ర పరిశ్రమను ఆయన అభినందించారు.కాగా, జి.డి.నాయుడు జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన చిత్రంలో మాధవన్ లీడ్ రోల్ పోషించాడు. జీడీఎన్ (జి.డి.నాయుడు) పేరిట ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రానికి మాధవన్ దర్శకత్వం కూడా వహించాడు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
15 సెప్టెంబర్ మంగళవారం 2026

# 'ఇరుముడి' సక్సెస్

## : రవితేజను స్వయంగా అభినందించిన చిరంజీవి, రామ్ చరణ్

మాస్ మహారాజా రవితేజ నటించిన 'ఇరుముడి' చిత్రం ఘన విజయం సాధించిన సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ చిత్ర బృందాన్ని ప్రత్యేకంగా కలిసి అభినందించారు. రవితేజ, దర్శకుడు శివ నిర్వాణతో పాటు ఇతర యూనిట్ సభ్యులతో వారు సమావేశమై సినిమా విజయం పట్ల తమ సంతోషాన్ని పంచుకున్నారు. శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఇటీవల విడుదలై బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. ఈ నేపథ్యంలో చిరంజీవి, రామ్ చరణ్ స్వయంగా చిత్ర యూనిట్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వాస్తవానికి, సినిమా విడుదలైనప్పుడే చిరంజీవి సోషల్ మీడియా వేదికగా 'ఇరుముడి' బృందాన్ని ప్రశంసించిన విషయం తెలిసిందే. ఇప్పుడు నేరుగా కలవడం ఇండస్ట్రీలో సానుకూల వాతావరణాన్ని ప్రతిబింబిస్తోంది. ఇటీవల చిరంజీవి సోషల్ మీడియాలో స్పందిస్తూ, "ప్రియమైన తమ్ముడు రవితేజ 'త్రినాథ్' పాత్రలో అద్భుతంగా ఒదిగిపోయి సినిమాను తన భుజాలపై మోశాడు" అని కొనియాడారు. దర్శకుడు శివ నిర్వాణ కథను ఎంతో భావోద్వేగభరితంగా, లోతుగా తెరకెక్కించారని ప్రశంసించారు. చిత్రంలో ముఖ్య పాత్ర పోషించిన



చిన్నారి నక్షత్రకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆశీర్వదించారు. "ఒక సినిమా విజయం సాధిస్తే అది ఇండస్ట్రీలోని అందరికీ పండుగ లాంటిది" అని చిరంజీవి వ్యాఖ్యానించారు.

# ధ్రువ్ విక్రమ్ కొత్త సినిమా 'జాకీ'.. అదరగొట్టే ఫస్ట్ లుక్‌తో ఎంట్రీ!




ప్రముఖ నటుడు చియాన్ విక్రమ్ తనయుడు ధ్రువ్ విక్రమ్ కథానాయకుడిగా ఓ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ రాబోతోంది. టాలీవుడ్‌లో అగ్ర నిర్మాణ సంస్థగా కొనసాగుతున్న మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. 'జాకీ' అనే టైటిల్‌ను ఖరారు చేస్తూ, చిత్ర బృందం అధికారికంగా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ధ్రువ్ విక్రమ్ సరికొత్త హెయిర్‌స్టైల్‌తో, స్టైలిష్ బ్రౌన్ దుస్తుల్లో ఎంతో పవర్‌ఫుల్‌గా కనిపిస్తున్నాడు. దూకుడైన హావభావాలతో, ముందుకు చాచిన పిడికిలితో ఉన్న అతని లుక్ ఆకట్టుకుంటోంది. ఈ పోస్టర్‌ను గమనిస్తే, వాస్తవికతకు దగ్గరగా ఉండే గ్రిట్టీ యాక్షన్‌కు కామిక్ బుక్ తరహా స్టైల్‌ను జోడించినట్టు తెలుస్తోంది. పోస్టర్‌పై "నో రీటేక్స్ అలౌడ్" (No Retakes Allowed) అనే ట్యాగ్‌లైన్ ఇవ్వడం సినిమా కాన్సెప్ట్‌పై మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. టాలీవుడ్‌లో ఎన్నో విజయవంతమైన చిత్రాలు నిర్మించిన మైత్రీ మూవీ మేకర్స్, తమిళ చిత్ర పరిశ్రమలో నిర్మిస్తున్న నాలుగో ప్రాజెక్ట్ ఇది. ఈ చిత్రానికి కరణ్ అరవింద్ కుమార్ దర్శకత్వం వహిస్తుండగా, విలక్షణ సంగీత దర్శకుడు సంతోష్ నారాయణన్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఫస్ట్ లుక్‌ను బట్టి చూస్తే, 'జాకీ' ఒక స్టైలిష్, మాస్ యాక్షన్ థ్రిల్లర్‌గా ప్రేక్షకులను అలరించనుందని స్పష్టమవుతోంది. ఈ ప్రకటనతో ధ్రువ్ విక్రమ్ అభిమానులు, సినీ ప్రియులలో ఉత్సాహం నెలకొంది.

# సిల్క్ స్మిత.. దక్షిణాది సినీ ప్రపంచాన్ని ఊపేసిన తార!

## సాధారణ స్థాయి నుంచి స్టార్‌డమ్ వరకు..గ్లామర్‌కు కొత్త నిర్వచనం చెప్పిన వెండితెర సంచలనం

హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్

సినీ ప్రపంచం:
వెండితెరపైకి ఎంతో మంది నటీమణులు వచ్చారు.. వెళ్లారు. కానీ కొందరు మాత్రమే కాలాన్ని దాటి ప్రేక్షకుల జ్ఞాపకాల్లో నిలిచిపోతారు. అలాంటి అరుదైన తారల్లో సిల్క్ స్మిత ఒకరు. ఆమె తెరపై కనిపిస్తే చాలు.. థియేటర్లలో ప్రేక్షకుల చూపంతా ఆమెపైనే ఉండేది. తన ప్రత్యేకమైన అందం, అభినయం, నృత్యం, తెరపై కనిపించే తీరు ద్వారా దక్షిణాది సినీ ప్రపంచంలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.



### విజయలక్ష్మి నుంచి సిల్క్ స్మితగా..

సిల్క్ స్మిత అసలు పేరు విజయలక్ష్మి. పేదరికం, ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ సినీ పరిశ్రమలో అడుగుపెట్టిన ఆమె తొలుత మేకప్ ఆర్టిస్ట్‌గా పనిచేశారు. ఆ తర్వాత నటన వైపు అడుగులు వేశారు. 1979లో వచ్చిన తమిళ చిత్రం లి'వండిచక్కరం'లిలో ఆమె పోషించిన 'సిల్క్' పాత్ర మంచి గుర్తింపు తెచ్చింది. ఆ పాత్ర పేరే చివరకు ఆమెకు సినీ పేరుగా మారింది.

### ఒక్క పాటతోనే థియేటర్లలో సందడి

1980ల కాలంలో సిల్క్ స్మితకు విపరీతమైన క్రేజ్ ఏర్పడింది. ఆమె పాటలు, ప్రత్యేక సన్నివేశాలు సినిమాలకు అదనపు ఆకర్షణగా మారాయి. తమిళంతో పాటు తెలుగు, మలయాళం, కన్నడ, హిందీ చిత్రాల్లోనూ నటించి తనదైన ముద్ర వేశారు. ఆమెను కేవలం గ్లామర్ నటిగా చూడటం ఆమె ప్రతిభను చిన్నచూపు చూడటమే. 'మూంద్రామ్ పిరై', 'అలైగల్ ఓయివతిల్లై', 'వసంత కోకిల' వంటి చిత్రాల్లో ఆమె నటనలోని మరో కోణం ప్రేక్షకులకు పరిచయమైంది.

### స్టార్ హీరోలకు దీటైన క్రేజ్

ఒక దశలో సిల్క్ స్మిత పేరు సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా మారింది. ప్రముఖ హీరోల సినిమాల్లో ఆమె కోసం ప్రత్యేకంగా పాటలు, సన్నివేశాలు ఉండేవి. ఆమె తెరపై కనిపించినప్పుడు ప్రేక్షకుల్లో ఏర్పడే స్పందన సినీ పరిశ్రమలో ఆమెకు ఉన్న క్రేజ్‌ను తెలియజేసేది.
గ్లామర్‌ను కేవలం అందం వరకు పరిమితం చేయకుండా, దానిని ఒక ప్రత్యేకమైన తెర భాషగా మార్చిన నటిగా సిల్క్ స్మిత గుర్తింపు పొందారు.

### వెలుగుల వెనుక చీకటి

వెండితెరపై వెలుగులు విరజిమ్మిన ఆమె వ్యక్తిగత జీవితం మాత్రం ఎన్నో ఒడిదుడుకులతో సాగింది. స్టార్‌డమ్ ఎంత వేగంగా వచ్చిందో.. అంతే వేగంగా జీవితంలో అనేక సమస్యలు ఎదురయ్యాయి. తెరపై ధైర్యంగా కనిపించిన సిల్క్ స్మిత వ్యక్తిగత జీవితంలో మాత్రం ఎన్నో భావోద్వేగ పోరాటాలను ఎదుర్కొన్నారు.

### 35 ఏళ్లకే విషాదాంతం

1996 సెప్టెంబర్ 23న చెన్నైలో సిల్క్ స్మిత మృతి చెందారు. అప్పటికి ఆమె వయసు కేవలం 35



సంవత్సరాలు. ఆమె మరణం సినీ ప్రపంచాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆమె మరణం చుట్టూ అనేక ఊహాగానాలు, చర్చలు చోటుచేసుకున్నాయి.

### కాలం మారినా.. క్రేజ్ మాత్రం మారలేదు

సిల్క్ స్మిత జీవితం చిన్నదే అయినా.. ఆమె సినీ ప్రయాణం మాత్రం ఎంతో ప్రభావవంతమైనది. సాధారణ స్థాయి నుంచి సినీ పరిశ్రమలోకి వచ్చి, దక్షిణాది ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ఆమె కథ నేటి తరానికీ ఆసక్తికరమే. వెండితెరపై ఆమె ప్రయాణం ఓ సంచలనం.. ఆమె జీవితం ఓ పాఠం.. ఆమె పేరు మాత్రం ఇప్పటికీ ఓ బ్రాండ్.
సిల్క్ స్మిత తెరను విడిచి వెళ్లి మూడు దశాబ్దాలు దాటినా.. ఆమెను గుర్తు చేసుకునే ప్రతిసారీ దక్షిణాది సినిమా ఓ ప్రత్యేకమైన గ్లామర్ యుగాన్ని గుర్తు చేసుకుంటూనే ఉంటుంది.



# రేసింగ్ ట్రాక్‌పై విజయ్, అజిత్.. స్నేహబంధంతో అభిమానులకు సర్‌ప్రైజ్!



తమిళ సినీ పరిశ్రమలో దశాబ్దాలుగా అగ్ర హీరోలుగా కొనసాగుతున్న విజయ్, అజిత్ కుమార్ మధ్య అరుదైన కలయిక చోటుచేసుకుంది. బ్రిటన్‌లోని ప్రఖ్యాత సిల్వర్‌స్టోన్ రేసింగ్ సర్క్యూట్‌లో వీరిద్దరూ కలుసుకోవడం కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం తమిళనాడు ముఖ్యమంత్రిగా ఉన్న విజయ్‌కు, నటుడు అజిత్ కుమార్ ఒక ప్రత్యేకమైన బహుమతి ఇచ్చి ఆశ్చర్యపరిచారు. నిన్న రేసింగ్ అనంతరం విజయ్‌ను కలిసిన అజిత్, ఆయన రాజకీయ పార్టీ 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) రంగులను పోలిన రేసింగ్ సూట్‌ను బహూకరించారు. ఈ సర్‌ప్రైజ్ గిఫ్ట్ పట్ల విజయ్ ఆనందం వ్యక్తం చేశారు. కేవలం బహుమతితోనే సరిపెట్టకుండా రేసింగ్ పట్ల మక్కువ ఉన్న అజిత్.. స్వయంగా కారు నడుపుతూ విజయ్‌తో కలిసి ట్రాక్‌పై నాలుగు ల్యాప్‌లు చక్కర్లు కొట్టారు. బాక్సాఫీస్ వద్ద ఎన్నో ఏళ్లుగా పోటీదారులుగా ఉన్న ఈ ఇద్దరు స్టార్లు, నిజ జీవితంలో ఇంత స్నేహపూర్వకంగా కనిపించడం ఇరువర్గాల అభిమానులను కదిలించింది. పోటీని పక్కనపెట్టి వారు చూపిన ఆప్యాయతపై సోషల్ మీడియాలో ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అరుదైన కలయికకు సంబంధించిన వార్తలు, ఫోటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.







